


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

శనివారం 12 జూలై 2025


# సిఎస్ఆర్ నిధులు పారదర్శకంగా వినియోగించాలి

## : పి ప్రావీణ్య ,జిల్లా కలెక్టర్



- సిఎస్ఆర్ నిధుల వినియోగానికి అభివృద్ధి కమిటీ ఏర్పాటు.
- ప్రతి 15 రోజులకు ఒకసారి కమిటీ సమావేశమే పనుల పురోగతిపై నివేదిక సమర్పించాలి.
- జిల్లాలోని భారీ, మధ్యతరహ,. చిన్న పరిశ్రమలు జిల్లా అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలి.
- సి ఎస్ ఆర్ నిధుల వినియోగానికి నిర్దిష్ట మార్గదర్శకాలు రూపొందించాలి
- సిఎస్ఆర్ నిధులతో విద్యా వైద్య సౌకర్యాల మెరుపుకు ప్రత్యేక చర్యలు.

*సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...సి ఎస్ ఆర్ నిధులతో చేపట్టే పనుల్లో పారదర్శకత ఉండాలని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లో ని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య తన ఛాంబర్ లో, జిల్లాలో సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై పరిశ్రమల వైద్య ఆరోగ్యశాఖ విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని భారీ మధ్యతర చిన్న పరిశ్రమలు జిల్లా అభివృద్ధి కోసం సి ఎస్ ఆర్ నిధులు అందజేస్తున్నాయన్నారు. నిధులతో జిల్లాలో చేపట్టే అభివృద్ధి పనుల కోసం అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కమిటీ ప్రతి 15 రోజులకు ఒకసారి జిల్లాలో సిఎస్ఆర్ నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించి ఇంకా చేపట్టాల్సిన పనులు పై నివేదిక సమర్పించాలని సూచించారు. ఈ కమిటీలో జిల్లా పరిశ్రమల శాఖ వైద్య ఆరోగ్యశాఖ విద్యాశాఖ మున్సిపల్ పంచాయతీరాజ్ శాఖ ల అధికారులు సభ్యులుగా ఉంటారన్నారు ఈ సందర్భంగా జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ విద్యాశాఖ లో సిఎస్ఆర్ నిధుల కింద చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై చర్చించారు.సిఎస్ఆర్ నిధులతో చేపట్టబోయే ప్రతి పనిని ముందుగా పరిశీలించి ఆమోదం తెలిపే విధంగా వ్యవస్థను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన సౌకర్యాల కోసం సిఎస్ఆర్ నిధులు వెచ్చించాలన్నారు. విద్యాశాఖలో సి ఎస్ ఆర్ నిధులతో పాఠశాలల్లో శానిటేషన్ సౌకర్యాలు టాయిలెట్లు వంటి పనులు చేపట్టాలన్నారు .విద్యా ప్రమాణాలు పెంచే దిశగా భాగస్వామ్య సంస్థల సహాయంతో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. సిఎస్ఆర్ నిధుల తో చేపట్టే అభివృద్ధి పనులను సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత అన్ని శాఖల అధికారులపై ఉందన్నారు . ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , సి పి ఓ బాలశౌరి , డి సి హెచ్ ఓ సంగారెడ్డి , జిల్లా వైద్యాధికారిణి గాయత్రీ దేవి , డి ఈ ఓ వెంకటేశ్వర్లు , పరిశ్రమల శాఖాధికారులు పాల్గొన్నారు .*

# వర్షాకాలం సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

## రాంపూర్ నగరం గ్రామాలలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని చేపట్టిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మిగతా 4లో



# ఆరోగ్య సిబ్బంది సేవలు అభినందనీయం

## డిఎం హెచ్ ఓ గాయత్రీ దేవి

– బొల్లారం మున్సిపల్, జిన్నారం ఆరోగ్య సిబ్బందికి అవార్డుల ప్రధానం



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలంలోని బొల్లారం ,జిన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది సరిత, విజయ కుమారి కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో చేసిన సేవలకు గాను సంగారెడ్డి డి ఎం హెచ్ ఓ గాయత్రీ దేవి ప్రపంచ జనాభా దినోత్సవ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారిని జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. వైద్య సిబ్బంది వారి సబ్ సెంటర్ల పరిధిలో కొత్తగా పెళ్లయిన జంటలకు ఫ్యామిలీ ప్లానింగ్ సంబంధించి అవగాహన కల్పించడంలో వారు చేసిన అవగాహన కు వారిని అభినందిస్తూ అవార్డులు అందజేశారు. అవార్డులు పొందిన సరిత, విజయ కుమారులను ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారులు నిర్మలారెడ్డి, కోమలి అభినందించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య బృందం, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల సంక్షేమమే ప్రాధాన్యం : పి ప్రావీణ్య జిల్లా కలెక్టర్

- మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలి.
- వసతి గృహ పరిసరాల పరిశుద్ధం పై శ్రద్ధ పెట్టాలి
- ఆహార నాణ్యతను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలి





- విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు యూనిఫామ్స్ అందించాలి
- వసతి గృహాల సంక్షేమ అధికారులతో కలెక్టర్ సమీక్ష

మిగతా 5లో

# బూత్ స్థాయి అధికారులు శిక్షణ తరగతులు ఉపయోగించుకొని అవగాహన పొందాలి



మిగతా 8లో

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలి

## : పుర కమిషనర్ రమేష్ కుమార్...



దుబ్బాక మేజర్ న్యూస్: ప్రస్తుత వర్షాకాలంలో పురపాలికలోని వార్డుల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని పరిసరాల పరిశుభ్రతకు వార్డు అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని దుబ్బాక పుర కమిషనర్ రమేష్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం దుబ్బాక పుర కార్యాలయంలో వార్డు అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. పురపాలికలో శిథిలావస్థకు చేరిన ఇండ్లను గుర్తించి వెంటనే ఇంటి యజమానులకు నోటీసులు అందించాలని సూచించారు. వార్డులలో పిచ్చి మొక్కలను, గడ్డిని ఎప్పటికప్పుడు తొలగించాలని గడ్డి మందును స్ప్రే చేయించడంతోపాటు దోమల నివారణకు ఫాగింగ్ చర్యలను చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిఓ గిరిధర్, పురపాలిక మేనేజర్ శ్రీనివాస్, వార్డ్ అధికారులు పాల్గొన్నారు. అనంతరం పురపాలక కార్యాలయం ఆవరణలో మెప్మా ఆధ్వర్యంలో ఇందిరమ్మ మహిళా శక్తి సంబరాల్లో భాగంగా నిర్వహించిన కళాజాత కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళలు వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకొని, ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు సాగాలని తెలిపారు. ఆయన వెంట మెప్మా సీఈవో సరిత, ఆర్పీలు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# చేతితో నడిచే విత్తనం, ఎరువులు వేసే యంత్రం క్షేత్ర ప్రదర్శన



రామాయంపేట మేజర్ న్యూస్ : ప్రస్తుత తరుణం లో కూలీల కొరత అధికంగా ఉన్న నేపథ్యంలో కూలీల కొరతను తీర్చడంతోపాటుగా మొక్కకు మొక్కకు నిర్దిష్టమైన సమ దూరంలో విత్తనాలను నాటడానికి మరియు ఎరువులను వేయడానికి చేతితో నడిచేటువంటి విత్తనము మరియు ఎరువులు వేసే యంత్రం పనితీరుపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్చార్జి వ్యవసాయ సహాయ సంచాలకులు రాజనారాయణ మాట్లాడుతూ శుక్రవారం రామాయంపేట మండలం తొనిగండ్ల గ్రామానికి చెందిన విశ్రాంత శాస్త్రవేత్త మరియు రైతు రామారావు క్షేత్రంలో సీడ్ కం ఫెర్టి డ్రిల్ సహాయంతో నేల చిక్కుడు విత్తనం వేసే విధానాన్ని పరిశీలించడం జరిగింది ఈ యంత్రం ద్వారా నిర్దిష్టమైన దూరంలో మొక్కకు మొక్కకు మధ్య సరైన దూరంలో విత్తనం వేయడం ద్వారా మొక్క యొక్క పెరుగుదల వలన పంట దిగుబడి పై దిగుబడి పై సానుకూల ప్రభావంతో పాటుగా చీడపీడల సమస్యలు తక్కువగా ఉండే అవకాశం ఉంది అదేవిధంగా ఆరుతడి పంటలను వ్యవసాయ కూలీల ద్వారా నాటిన విధానం కంటే ఈ యంత్రం ద్వారా వేగంగా విత్తనాలు వేసే అవకాశం ఉంది తద్వారా వ్యవసాయ కూలీల కొరతను కొంతవరకు అధిగమించే అవకాశం ఉంది కావున రైతులు ఆరుతడి పంటలైనటువంటి మక్కజొన్న, జొన్న, కంది, మినుము ,పెసర వంటి వంటి విత్తనాలను ఈ యంత్రం ద్వారా వేయవచ్చు అదేవిధంగా విత్తనంతో పాటుగా సమకాలంలో ఎరువులను కూడా వేసే సౌలభ్యం కలదు తద్వారా ప్రారంభ దశలో మొలకెత్తిన విత్తనానికి రసాయన ఎరువులు సమపాళ్లలో అందడం ద్వారా మొక్క పెరుగుదల పై సానుకూల ప్రభావం చూపడం ద్వారా పంటల దిగుబడి గణనీయంగా పెరిగే అవకాశం ఉంది ఈ కార్యక్రమంలో రైతుతోపాటుగా వ్యవసాయ విస్తరణ అధికారులు సాయికృష్ణ సందీప్ పాల్గొన్నారు.

# ఇండ్లల్లో దొంగతనాలు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : తాళాలు వేసిన ఇళ్లను లక్ష్యంగా పెట్టుకొని వరుసగా దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులను అరెస్టు చేసిన కుకునూరుపల్లి పోలీసులు,తొగుట సీఐ లతీఫ్, ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం,(1)అన్నా రెడ్డి రమేష్ తండ్రి మల్లయ్య,నివాసము చీమలపాడు గ్రామం మండలం కారంపల్లి జిల్లా ఖమ్మం, (2)ఖాజా నరసయ్య తండ్రి చెన్నయ్య (60) గ్రామం ఆమనగల్ జిల్లా మహబూనగర్, సిద్దిపేట జిల్లాలో వరుసగా దొంగతనాలకు పాల్పడుతున్న ఆరుగురు ముఠా సభ్యులు, ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారించగా జనవరి 24 నుండి 11-7-2024 వరకు తాళాలు వేసిన ఇండ్లను లక్ష్యంగా చేసుకొని బంగారం వెండి నగదును, దొంగతనాలకు పాల్పడుతున్నారు. ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టి సమాచారం మేరకు కుకునూరు పల్లి గ్రామంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టి నిందితులను పట్టుకున్నట్లు తెలిపారు. నిందితుల వద్ద బంగారము వెండి నగదు స్వాధీనం చేసుకొని రిమాండ్ కు పంపామని పోలీసులు తెలిపారు.

## కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి బోనాలు సమర్పణ



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణ కుమ్మరి కేరిలోని కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఆషాడమాసం సందర్భంగా అమ్మవారికి బోనాలతో మహిళలు ఊరేగింపుగా, పోతురాజు విన్యాసాలతో, శివసత్తుల పూనకాలతో, యువకులు భక్తి పాటల నృత్యాలతో డప్పు వాయిదాల మధ్యన అమ్మవారికి బోనాలు సమర్పించడం జరిగింది. కుమ్మరివాడ నుండి మొదలైన బోనాలు గాంధీ చౌక్ మీదుగా దుర్గమ్మ మందిరము వరకు చేరుకొని మహిళలు అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం అధ్యక్షులు దొడ్ల శివయ్య, సూరి, మల్లేశం, గణేష్, నారాయణ, లింగయ్య, వెంకట్, 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గుజ్జరి శంకర్, కుమ్మరి సంఘం నాయకులు, పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందచేసిన భూమి ఆకాశం ఓర్ఫనేజ్ ట్రస్ట్



రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రపురం లోని గీత భూపాల్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూమి ఆకాశం ఓర్ఫనేజ్ ట్రస్ట్ చైర్మన్ తెలంగాణ శాసన సభ మాజీ ప్రోటెం చైర్మన్ శ్రీ వి. భూపాల్ రెడ్డి మరియు పటాన్చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా, రామచంద్రపురం మండల పరిధిలోని 8 ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు సుమారు రూ.91,000 మరియు తెల్లాపూర్ కు 60వేల రూపాయల విలువైన నగదు బహుమతులు ప్రకటించారు. అలాగే, గీత భూపాల్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల లోని ప్రతి బ్రాంచ్ నుండి ముగ్గురు ఉత్తమ విద్యార్థులకు మొత్తం రూ.48,000 విలువైన నగదు ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి గారికి అందజేశారు. ఈ మొత్తాన్ని చెక్కుల రూపంలో రామచంద్రపురం మండల విద్యా శాఖ అధికారి (MEO) శ్రీ రాథోడ్ గారికి అందజేశారు. బహుమతుల విభజన ప్రకారం:ప్రథమ స్థానాన్ని పొందిన విద్యార్థికి రూ.4,000 ద్వితీయ స్థానానికి రూ.3,000 తృతీయ స్థానానికి రూ.2,000 ఈ ప్రోత్సాహకాలు జడ్పీహెచ్ఎస్ భేల్, జడ్పీహెచ్ఎస్ కొల్లూరు, కే జి వి బి ఉస్మాన్ నగర్, టి జి ఎం ఎస్ వేలిమె ల, జడ్.పి.హెచ్.ఎస్ వెలిమెల, జడ్.పి.హెచ్.ఎస్ రామచంద్రపురం, ఎం జె పి టి బి సి మహిళా కళాశాల రామచంద్రపురం, జడ్పీహెచ్ఎస్ నాగులపల్లి వంటి పాఠశాలల విద్యార్థులకు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య , మాజీ గ్రంథాలయ చైర్మన్ కుమార్ గౌడ్ ,విష్ణు వర్ధన్ రెడ్డి,బి.ఆర్.ఎస్.వి జిల్లా కోఆర్డినేటర్ చిన్న తదితర ప్రముఖులు పాల్గొన్నారు. విద్యార్థులకు ప్రోత్సాహం అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని, యువత భవిష్యత్తు దిశగా అంకితంగా ముందుకు సాగాలని నేతలు ఆకాంక్షించారు.

## 7 వ అంగన్వాడీ కేంద్రంలో ఎల్లో డే వేడుకలు



తూప్రాన్ మేజర్ న్యూస్ : టీచర్ ఇందిరా తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని 7 వ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం ఎల్లో డే వేడుకలు ఘనంగా నిర్వహించారు, అంగన్వాడి కేంద్రంలో టీచర్ ఇందిరా ఆధ్వర్యంలో ఎల్లో డే పురస్కరించుకొని విద్యార్థులకు ఎల్లో రంగులో అలంకరించారు, పసుపు రంగు వస్తువులను ప్రదర్శించి విద్యార్థులకు పసుపు రంగు పై అవగాహన నిర్వహించారు.

## శివాలయంలో హుండీ లెక్కింపు



సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమం గురువారం ఉదయం నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహక అధికారి శశిధర్, అర్చకులు నాగరాజ్ శర్మ, శివకుమార్ ఆధ్వర్యంలో గత సంవత్సరం నుంచి హుండీలో భక్తులు నిధులుగా సమర్పించిన నగదును లెక్కించారు. లెక్కింపు సందర్భంగా హుండీ నుండి మొత్తం రూ.2,62,699 వచ్చాయని వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు, భక్తులు పాల్గొన్నారు. భక్తుల విరాళాలపై ఆలయ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

## బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు

### ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం స్వాగతిస్తున్నాము



రామాయంపేట మేజర్ న్యూస్ : ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ఇచ్చిన తర్వాతనే ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పై హర్షం వ్యక్తం చేస్తున్నాను మా బీసీలకు వెన్నుదన్నుగా నిలిచిన ప్రభుత్వానికి మేము కూడా మద్దతుగా ఉండి ముందుకు నడిపిస్తామని బీసీ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు మెట్టు గంగారాం అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం పోరాట ఫలితమే అని తెలియజేస్తున్నాను రాబోయే కాలంలో బీసీలకు ఓటు చైతన్యంతో ముందుకు నడిపిస్తామని అమాయకులైన బీసీలకు ఓటు చైతన్యం లేకనే బీసీ రాజ్యం స్థాపించడంలో వెనుకబడి ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలోమెదక్ జిల్లా. కోశాధికారి సుంకోజ్ దామోదర్. రామాయంపేట మండల బీసీ సంక్షేమ సంఘం యువజన అధ్యక్షులు అల్లడి వెంకటేష్. రామాయంపేట పట్టణ అధ్యక్షులు రెడ్డమైన నరేష్. మరియు రేవల్లి వినయ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహం భూములకే.. పరిహారానికి కాదా?

## - భూ నిర్వాసితులకు న్యాయం చేయండి - డిమాండ్ చేసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



సంగారెడ్డి మేజర్ న్యూస్ : అసైన్ రైతుల భూములు సేకరించడంలో అధికారులు చూపిన ఉత్సాహాన్ని, భూ నిర్వాసితులకు పరిహారం అందించడంలో మాత్రం చూపడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చింతా ప్రభాకర్ మండిపడ్డారు. హెచ్ఎండీఏ మోడల్ లే ఔట్ కోసం ఫసల్వాది, ఆరుట్ల, ఇంద్రకరణ్, కంది గ్రామాల్లో ల్యాండ్ పూలింగ్ నిర్వహించారని, అయితే భూములు కోల్పోయిన రైతులకు ఎకరానికి 600 గజాల స్థలాన్ని ఇచ్చే ఒప్పందం కుదుర్చుకున్నప్పటికీ, ఇప్పటికీ వారికి హక్కుపత్రాలు ఇవ్వలేదని తెలిపారు. పరిహారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ రైతులు తిరుగుతుండగా, అధికారుల నిర్లక్ష్యంతో సమస్య పరిష్కారం కాకుండా ఉందన్నారు. దశాబ్దాలుగా అసైన్ భూముల మీద జీవనాధారంగా జీవించిన రైతులకు ఇప్పటికీ న్యాయం జరగకపోవడం బాధాకరమన్నారు.

రెండు సంవత్సరాలుగా రైతులకు రైతుబంధు, రైతుభీమా పథకాలు అందకపోవడం, ల్యాండ్ పూలింగ్ పేరుతో భూముల పత్రాలు లాక్కొని ఇప్పటి వరకు లే ఔట్ కూడా వేయకపోవడం దారుణమని వ్యాఖ్యానించారు.

భూములు తిరిగి ఇవ్వండి లేదా తక్షణమే పరిహారం చెల్లించండి అనే డిమాండ్‌ను ప్రభుత్వం ముందు ఉంచుతున్నానని చింతా ప్రభాకర్ స్పష్టం చేశారు.

# రంగంపేట లో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

కొల్చారం మేజర్ న్యూస్ : శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రంగంపేట పాఠశాలలో మెదక్ పోలీస్ శాఖ సైబర్ నేరాలపై మాదకద్రవ్యాల వినియోగంపై విద్యార్థులకు చక్కని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెదక్ పోలీస్ శాఖ నుంచి విచ్చేసిన సురేందర్ తన అద్భుతమైన వాక్పటిమతో చక్కని పాటలతో






సందర్భోచిత కథలతో పిల్లల్ని మంత్రముగ్ధుల్ని చేస్తూ సైబర్ నేరాల పైన, మాదకద్రవ్యాల పైన చక్కని అవగాహన కల్పించారు. విద్యార్థులు కూడా అద్భుతంగా స్పందించారు ఈ కార్యక్రమంలో రంగంపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇది విద్యార్థులకు అత్యంత ఉపయుక్త కార్యక్రమమని చక్కని సమయస్ఫూర్తితో గొప్ప వాగ్ధాటితో విద్యార్థులకు చక్కని అవగాహన కల్పించిన సురేందర్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా

## ఈనెల 14న కలెక్టర్ల ముట్టడి: సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్

నర్సాపూర్ సూర్యా మేజర్ న్యూస్ : ఈనెల 14వ తేదీన కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కళ్ళు గీత కార్మికులు కలెక్టర్ కార్యాలయాలను ముట్టడి చేయాలని సంగారెడ్డి జిల్లా కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు ఆశన్న గౌడ్ డిమాండ్ చేశారు శుక్రవారం నాడు హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామంలోని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలలు గడుస్తున్నా కళ్ళు గీత కార్మికులకు ఇచ్చిన ఎన్నికల హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేదని అన్నారు గీతం కార్మికులకు పింఛన్ విధానాన్ని చెట్టుపైనుండి గీతా కార్మికులు పడి చెడిపోతే వాళ్ల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించకుండా వాళ్ల కుటుంబాలకు పెన్షన్ విధానాన్ని అమలు చేయడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక గీతా కార్మికులకు సొసైటీలకు టి ఎఫ్ టి లైసెన్సులు ఇవ్వకుండా కళ్ళు దుకాణాలపై ఎక్సైజ్ దాడులు మితిమీరిపోతున్నాయని ఎక్సైజ్ దాడులు ఆపకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని ఆయన కోరారు ఈ నెల 14న కల్లుగీత కార్మిక సంఘం



ఆధ్వర్యంలో జరగబోయే కలెక్టర్ల ముట్టడిని కల్లుగీత కార్మికులు విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ గౌడ హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రాజా గౌడ్ రామా గౌడ్ రమేష్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ రాజు గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

# మున్సిపాలిటీలోని వార్డులలో ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన

## : తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి

తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ పురపాలక సంఘ కార్యాలయం యందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని మున్సిపల్ ప్రాంతాలను నివాసయోగ్యమైన, స్థిరమైన, మరియు పర్యావరణ, అనుకూలత నగరాలుగా అభివృద్ధి చేయడం కొరకు పట్టణంలో నివసించే ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచి ,ప్రజలకు మెరూగైన సౌకర్యాలను కల్పించే మంచి ఉద్దేశంతో, ఒక్క అడుగు మార్పు కొరకు అనే నినాదంతో, ప్రత్యేక పారిశుద్ధ్య మరియు వివిధ 100 రోజుల.అభివృద్ధి ప్రణాళికలో భాగంగా, శుక్రవారం తూప్రాన్ పరిధిలోని 3వ వార్డులో ఫ్రై డే డ్రై డే లో బాగంగా పాత కుండలలోగాని, టైర్ లలో గాని, కుండీలలో గాని నిల్వ ఉన్న మురికి నీటిని తొలగించుట 3వ మరియు 14వ వార్డులలో తడి పొడి చెత్త వేరు చేయు విధానంపై అవగాహణ, వర్ష కాలం దృశ్య అంటువ్యాధులు సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు ప్లాస్టిక్ వాడకాన్నినిషేదించాలని ప్లాస్టిక్ వాడడం వలన కలిగే అనర్ధాల గురించి ప్రజలకు వివరించారు, మరియు మురికి కాలువలు శుభ్రం చేయడం 12వ వార్డులో రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించడం, 5వ వార్డులో వాటర్ లో క్లోరినేషన్ టెస్టు వాటర్ ట్యాంక్ లను శుభ్రపరిచారు,పట్టణంలో డోర్ టు డోర్ ట్యాప్ కనెక్షన్ సర్వే,



మరియు ఆన్లైన్ చేయడం జరిగింది. ట్రేడ్ లైసెన్స్ వెరిఫికేషన్, 12వ వార్డులలో IEC కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహణ కొరకు వాల్ పెయింటింగ్ వేయడం జరిగింది.8వ వార్డు మరియు 12వ వార్డులో నీరు నిలిచిన గుంతలలో ఆయిల్ బాల్స్ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కల్లు డిపోలను తనిఖీ చేసిన ఎక్సైజ్ అధికారులు



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండలంలోని పలు గ్రామాలలో పోలీస్ మరియు ఎక్సైజ్ శాఖ సంయుక్తంగా కల్లు డిపోలలో దాడులు నిర్వహించి తనిఖీ చేయడం జరిగింది.నిషేధిత మత్తు పదార్ధాలు వాడిన లేదా గంజాయి సరఫరా జరిగిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతరం చల్మెడ గ్రామంలో రామాయంపేట ఎక్సైజ్ సీఐ నరేందర్ రెడ్డి,ఆధ్వర్యంలో 500 ఈత చెట్ల మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ రాజేష్,ఎక్సైజ్ ఎస్ఐవిజయ్ సిద్ధార్థ,హరీష్,గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సిటిజెన్ సేవలపై దృష్టి - పారిశుధ్యానికి ప్రాధాన్యం

**-డంపింగ్ యార్డ్, డ్రైనేజీ, చెత్త సేకరణపై సమీక్ష**

**- పట్టణ పరిశుభ్రత కోసం పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం**

**- వెంచర్ నిర్మాణాలపై వార్తల నేపథ్యంలో పనితీరుపై దిశానిర్దేశం**

**- ఫీల్డ్ స్థాయిలో బాధ్యతగా పనిచేయాలని సూచన**

**- డివిజనల్ పంచాయతీ అధికారి అనిత**



కొండాపూర్ మేజర్ న్యూస్ : వెంచర్ నిర్మాణాల నేపథ్యంలో వస్తున్న వార్తలతో గ్రామాల్లో పరిశుభ్రత, శానిటేషన్, చెత్త సేకరణ పనులపై దృష్టి పెట్టాలని. డివిజనల్ పంచాయతీ అధికారి అనిత మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. డంపింగ్ యార్డ్‌ల ఏర్పాటు, డ్రైనేజీ వ్యవస్థ సంస్కరణ, డోర్ టు డోర్ చెత్త సేకరణ, సానిటేషన్ తదితర అంశాలపై చర్చించారు. ప్రజలకు నాణ్యమైన సిటిజెన్ సేవలు అందించడంలో గడువు మేరకు చర్యలు తీసుకోవాలని, ప్రతి కార్యదర్శి తన పరిధిలో భద్రత, పరిశుభ్రతను లక్ష్యంగా పెట్టుకొని పని చేయాలని ఆదేశించారు. వెంచర్లపై మీడియాలో వస్తున్న వార్తలు గ్రామ పంచాయతీల పనితీరుపై ప్రతిబింబిస్తున్నాయని, తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ శ్రీనివాస్. పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కాళ్లకల్ పట్టణంలో 20న ఆదివారం గ్రామ దేవతలకు బోనాలు

## తాజా మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్



తూప్రాన్ మేజర్ న్యూస్ : కలకల్ మేజర్ గ్రామపంచాయతీలో ఈనెల 20 న ఆదివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో బోనాల పండుగ గ్రామ పెద్దల సమక్షంలో పండుగను ఘనంగా నిర్వహించాలని గ్రామ పెద్దలు సమావేశం నిర్వహించారు, సమావేశంలో ఈ నెల 20 వ తేదీ ఆదివారం రోజున బోనాలు నిర్వహిస్తున్నట్లుగ్రామ గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించారు, ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో గ్రామ దేవతలకు బోనాల పండుగను నిర్వహిస్తుంటామని, గతంలో కంటే ఈ సంవత్సరం భారీ ఎత్తున గ్రామ దేవతలకు బోనాలు సమర్పిస్తామని ఈ సంవత్సరము వర్షాలు పడి చెరువు కుంటలు నిండితే రైతులు ప్రజలు ఆనందపడతారని ప్రతి ఒక్కరూ గ్రామ దేవతలకు తమ మొక్కలు చెల్లించుకుంటారని ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తాజా మాజీ వార్డ్ నెంబర్లు అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి పై,మంత్రులపై అనుచిత వాఖ్యలు చేస్తే ఊరుకోం

- హరీష్ రావు,కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకోవాలి
- ఉనికి కోసమే బిఆర్ఎస్ నాయకుల చిల్లర వ్యవహారం
- కాంగ్రెస్ లో చేరిన బీజేపీ,బిఆర్ఎస్ నాయకులు
- డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్



సిద్ధిపేట:మేజర్ న్యూస్:ఎవరి హయాంలో రైతుల సంక్షేమానికి పెద్దపీట వేశారో వివరించేందుకు దమ్ముంటే కేసీఆర్ అసెంబ్లీకి రావాలని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ సవాల్ విసిరారు.శుక్రవారం తన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బీజేపీ,బిఆర్ఎస్ నాయకులకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు నాగరాజు యాదవ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు చేరే విదంగా సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు పథకాలు ప్రవేశపెడుతుంటే చూస్తూ ఓర్వలేక కేటీఆర్,హరీష్ రావులు చిల్లరగా వ్యవహరిస్తూ సీఎం రేవంత్ రెడ్డిపై, మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నంలో అనుచిత వాక్యాలు చేస్తే చూస్తూ ఊరుకోమని బి ఆర్ ఎస్ నాయకులను హెచ్చరించారు.తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత కెసిఆర్,హరీష్ రావు,కేటీఆర్ లకే దక్కుతుందన్నారు.రాష్ట్రం ఏర్పడితే నీరు,నిధులు,నియామకాలు జరుగుతాయని అనుకుంటే ప్రాజెక్టుల పేరుతో రాష్ట్రాన్ని దోచుకున్నారని, నియామకాలేమో కేసిఆర్ కుటుంబానికి దక్కాయన్నారు.హరీష్ రావు కేటీఆర్ లు మరోసారి ఆంధ్ర,తెలంగాణ నినాదంతో విభజిస్తూ,ప్రాంతీయ వాదంతో రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని తెలంగాణ ప్రజలు వీరిని నమ్మే స్థితిలో లేరన్నారు. బిఆర్ ఎస్ పార్టీ మునిగిపోతున్న పడవ అని తమ ఉనికి కోసమే బిఆర్ఎస్ నాయకులు పాకులాడుతున్నారని ఎద్దేవా చేశారు.

# మోడల్ స్కూల్ లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలి

## : బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్



మద్దూరు మేజర్ న్యూస్ : మద్దూరు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని బిఆర్ఎస్ మద్దూర్ మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్ అన్నారు. శుక్రవారం పార్టీ నాయకులతో కలిసి మేక సంతోష్ కుమార్ మోడల్ స్కూల్ ను సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు కల్పించిన వసతులను సమస్యలను అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడల్ స్కూల్లో సమస్యలు ఏర్పడుతుండడంతో విద్యార్థుల సంఖ్య రోజురోజుకు తగ్గుతుందన్నారు. పాఠశాలలో టాయిలెట్ల నిర్వహణ అధ్వానంగా ఉందన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా టాయిలెట్స్ లేకపోవడంతో విద్యార్థులు ఆరు బయటకు వెళ్లాల్సిన పరిస్థితిలో నెలకొన్న అన్నారు. పాఠశాల భవనం డోర్లు కిటికీలు పాడైపోయిన మరమ్మత్తులు చేయించడం లేదన్నారు. కిచెన్ షెడ్ లేకపోవడం వలన విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని సరిగ్గా పెట్టలేకపోతున్నట్లు ఆవేదన చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. వంట నిర్వాహకులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దామెర మల్లేశం, మండల నాయకులు ధర్మారం గ్రామ మాజీ సర్పంచ్ ఊట్ల రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బూరుగు నరసింహులు, మేక మల్లేశం కాంటారెడ్డి మధుసూదన్ రెడ్డి, సిద్దిక్, ఫయాజ్, పుప్పాల బాలస్వామి, పిడిశెట్టి గౌరీష, పవన్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలం సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

## రాంపూర్ నగరం గ్రామాలలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని చేపట్టిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



రామాయంపేట మేజర్ న్యూస్ : వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ నీళ్లు నిలువ లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఈ మేరకు నిజాంపేట మండలం రాంపూర్, నగరం గ్రామాలలో శుక్రవారం జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించి ఫ్రైడే డ్రై డే పరిసరాల పరిశుభ్రత, ఇందిరమ్మ



ఇండ్ల నిర్మాణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... వర్షాకాలం సీజన్ ప్రారంభమైందని శానిటేషన్ పనులు విస్తృతంగా చేపట్టాలన్నారు. పిచ్చి మొక్కలు తొలగించాలని మురుగు కాలువలు



శుభ్రపరచాలని దోమల ను పారద్రోలేందుకు ఫాగింగ్ చేపట్టాలన్నారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. డెంగ్యూ చికెన్ గున్యా మలేరియా వంటి జరాలు సోకకుండా సిబ్బంది అందుబాటులో ఉండాలని అధికారులు పర్యవేక్షణ చేపట్టాలన్నారు. లోతట్టు ప్రాంతాలలో నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకుంటూ అపరిశుభ్రత ప్రాంతాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లించాలన్నారు. పరిశుభ్రత, పారిశుధ్యం, విస్తృతంగా చేపట్టాలి...ఫ్రైడే, డ్రై డే నిరంతరం నిర్వహణ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి,ఎంపీఓ ప్రవీణ్, ఆర్ ఐ ప్రీతి, కార్యదర్శులు హరిఫ్ హుస్సేన్, చంద్రహాస్,రాము, సంధ్య, ఏం ఏం నిర్మల,ఆశా వర్కర్ స్వప్న,రవి నాయక్, దేవేందర్ నాయక్, జెల్లా లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు



మద్దూరు/మేజర్ న్యూస్ : మద్దూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మద్దూరు మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలను మరిన్ని జరుపుకొని నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు మల్లిపెద్ది మల్లేశం, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ నాయకులు కార్యకర్తలు విద్యార్థి యువజన సంఘాల నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పల్లా కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ



మద్దూర్/మేజర్ న్యూస్ : జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదినం సందర్భంగా మద్దూరు మండల తాజా మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి శుక్రవారం హైదరాబాదులోని తన నివాసంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ని కలిసి శాలువా కప్పి పూల మొక్క అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలను మరిన్ని జరుపుకొని రాబోవు రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. జనగామ జనగామ నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశలో ముందుకు తీసుకెళ్తూ నిత్యం ప్రజలలో ఉండేది ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అని కొనియాడారు.

# ప్రతి విద్యార్థికి చట్టాలపై అవగాహన ఉండాలి..

## : రాజగోపాల్ పేట్ ఎస్ఐ వివేక్




మేజర్ న్యూస్, నంగునూరు: ప్రతి విద్యార్థికి చట్టాలపై అవగాహన ఉండాలని రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ వివేక్ అన్నారు. శుక్రవారం నంగునూరు హైస్కూల్లో విద్యార్థులకు చట్టాలపై నిర్వహించిన అవగాహన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. చదువుకునే వయసులో చెడు అలవాట్లకు బానిస కావద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించి మంచి ప్రయోజకులు అవ్వాలన్నారు. విద్యార్థులు సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్తు అంతా మంచిగా ఉంటుందని తెలిపారు. మహిళా భద్రత కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టాలను రూపొందించిందన్నారు. అపరచిత వ్యక్తుల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరచిత వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. నూతల చట్టాలపై క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్,సిద్దిపేట షీటీమ్ బృందం ఏఎస్ఐ కిషన్, మహిళ కానిస్టేబుల్ రజని, కానిస్టేబుళ్లు లక్ష్మీనారాయణ, ప్రవీణ్, ఉపాధ్యాయుల పాల్గొన్నారు.

# ఫ్రైడే-డ్రైడే" కార్యక్రమం ద్వారా ప్రజారోగ్యాన్ని కాపాడవచ్చు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





రామాయంపేట మేజర్ న్యూస్ : శుక్రవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో 7వ వార్డు లో డిఎంహెచ్వో డాక్టర్ శ్రీరామ్ మున్సిపల్ అధికారులతో కలిసి ఫ్రైడే డ్రై డే కార్యక్రమం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న పారిశుధ్య పరిస్థితులను మెరుగుపర చటంతో పాటు, సీజనల్ వ్యాధులను కట్టడి చేసేందుకు, సమాంతరంగా తీసుకోవాల్సిన అత్యవసర చర్యలను పాటించేందుకు ప్రతి శుక్రవారం స్పెషల్ డ్రైవ్స్ నిర్వహించటానికి చర్యలు చేపట్టామన్నారు.యాంటీ లార్వా ఆపరేషన్, మురుగు కాల్వలు, మురుగునీటి నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వంటివి వేస్తున్నారని దోమల నిర్మూలన కోసం ఫాగింగ్ చర్యలు చేపడుతున్నారని తెలిపారు.

దోమల ద్వారా వచ్చే వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సత్వర పరిష్కారమవుతున్న భూ సమస్యలు

**- దరఖాస్తుదారులతో నేరుగా మాట్లాడి సమస్యల**

**- పరిష్కారంలో ముందున్న తహసిల్దార్ అశోక్**

**- పైలెట్ ప్రాజెక్టుగా భూభారతి సమర్థంగా నిర్వహణ**

**- తహసిల్దార్ పనితీరుపై రైతులు, ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారు**



కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండలంలో భూసంబంధిత సమస్యల పరిష్కారంలో తహసిల్దార్ అశోక్ విశేషంగా కృషి చేస్తున్నారు. భూ సమస్యలపై ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిశీలిస్తూ, దరఖాస్తుదారులను నేరుగా కలుసుకొని వారి సమస్యలపై వివరంగా చర్చించి సమాధానాలు ఇస్తున్నారు. గతంలో ఏళ్లుగా పరిష్కారం దొరకక పోయిన భూ సమస్యలు ఆయన చర్యల వల్ల వేగంగా పరిష్కారమవుతున్నాయి. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని అశోక్ సమర్థవంతంగా అమలు చేశారు. రెవెన్యూ, రికార్డుల నిఖార్సైన పరిశీలనతో తప్పులేని నూతన పత్రాలు మంజూరు చేస్తూ ప్రజల విశ్వాసం పొందుతున్నారు. తహసిల్దార్ పనితీరు, పట్ల ప్రజలు ఎంతో సంతృప్తిగా ఉన్నారు. తహసిల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రతి దరఖాస్తును ప్రాధాన్యంతో పరిగణనలోకి తీసుకుంటూ, పాలనలో పారదర్శకతను తీసుకొచ్చిన ఆయన విధానం ఇతర మండలాలకు ఆదర్శంగా నిలుస్తోంది.

# సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల సంక్షేమమే ప్రాధాన్యం : పి ప్రావీణ్య జిల్లా కలెక్టర్

**✦ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలి. ✦ వసతి గృహ పరిసరాల పరిశుద్ధం పై శ్రద్ధ పెట్టాలి ✦ ఆహార నాణ్యతను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలి ✦ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు యూనిఫామ్స్ అందించాలి ✦ వసతి గృహాల సంక్షేమ అధికారులతో కలెక్టర్ సమీక్ష**



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...విద్యార్థులు మన భవిష్యత్తు అని వారికి నాణ్యమైన విద్యావాతవరణం కల్పించాల్సిన బాధ్యత సంక్షేమాధికారులదని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్లో ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖలఅధికారులతో, జిల్లాలో వసతి గృహాల నిర్వహణ విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై విస్తృతంగా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. వసతి గృహాలలో మౌలిక సదుపాయాల విషయమే ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ తెలిపారు. వసతి గృహాలలో నీటి సరఫరా ,విద్యుత్ సౌకర్యం, పరిసరాల పరిశుభ్రత, మరుగుదొడ్లు ,మంచినీటి నాణ్యత, ఆరోగ్యకరమైన వాతావరణం వంటి అంశాలపై అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. ప్రతిరోజు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. ఆహార నాణ్యతను ఎప్పటికప్పుడు తనిఖీ చేసి మెనూను పాటించకపోతే చర్యలు తీసుకోవాలని



అధికారులకు ఆదేశించారు. విద్యార్థులకు సరైన సమయంలో పాఠ్యపుస్తకాలు నిబంధనలకు అనుగుణంగా యూనిఫాంలో అవసరమైన పాఠశాల సామాగ్రి అందించాలన్నారు .వసతిగృహాల్లో మరమ్మతులు చేపట్టాల్సిన మరమ్మతులు వివరాలు అందించాలని , పెండింగ్ పనులు వేగంగా పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు .ఈ కార్యక్రమంలోఅదనపుకల్లెక్టర్ చంద్రశేఖర్ , సాంఘీక సంక్షేమాధికారి అఖిలేష్ రెడ్డి ,బీసీ సంక్షేమాధికారి జగదీష్ , మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి దేవుజా పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నిలయంగా మారిన సంగారెడ్డి బైపాస్ రోడ్





సంగారెడ్డిమేజర్ న్యూస్ : సంగారెడ్డి బైపాస్ రోడ్ ప్రస్తుతం వాహనదారులకు శాపంగా మారింది. రోడ్డు విస్తరణ పనులు నత్తనడకన సాగిపోతుండటంతో ఈ మార్గం ప్రమాదాలకు కేంద్రబిందువుగా మారింది. ప్రధాన రహదారిగా మారిన ఈ బైపాస్‌పై రోజూ వేల సంఖ్యలో వాహనాలు తిరుగుతున్నా, పనుల వేగం పెరగకపోవడం వల్ల రద్దీ గంటల్లో ట్రాఫిక్ తీవ్రంగా నిలిచిపోతోంది.

పగలు, రాత్రి అంతా వాహనాల పరుగులు%ా% కానీ ప్రమాద సూచనలు లేవు ఈ రోడ్డుపై ట్రాక్టర్లు, లారీలు, బస్సులు, బైకులు వరుసగా కదలుతుండగా, ట్రాఫిక్ జామ్‌లు అమాయక వాహనదారులను ఇబ్బందుల్లోకి నెట్టేస్తున్నాయి. ముఖ్యంగా రాత్రివేళల్లో పథకం ప్రకారం ఎలాంటి ప్రమాద సూచికలు లేకపోవడంతో ఎన్నో ప్రమాదాలు సంభవిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల డిమాండ్ స్పష్టంగా ఉంది. బైపాస్ రోడ్డును త్వరగా పూర్తి చేసి, మలుపులు, చికాకులు ఉన్న ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. “ఒక్కసారిగా రోడ్డుపైకి వచ్చినప్పుడు ఏ దిశ నుంచి ఏ వాహనం వస్తుందో అర్థం కావడం లేదు. చిన్న తప్పిదం కూడా ప్రాణాల మీదకు వస్తోంది” అని ఓ ద్విచక్ర వాహనదారుడు వాపోయాడు. పనులు పూర్తి చేయకపోతే మరిన్ని ప్రమాదాలు

ఇప్పుడు అధికార యంత్రాంగం అప్రమత్తమై పనుల వేగం పెంచకపోతే, సంఘటనలు పెరిగే ప్రమాదం ఉందని వాహనదారులు హెచ్చరిస్తున్నారు. విశాలమైన రహదారి అవసరం అనేది అందరికీ అర్థమయింది కానీ, పనుల తీరు మాత్రం ఆ నిరుద్యోగాన్ని అధిగమించలేకపోతుంది.

# భూములు కోల్పోయిన రైతులందరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

## - స్థానికుల ఉద్యోగ అవకాశాలు కల్పించాలి : భారతీయ జనతా పార్టీ

కొండాపూర్ మేజర్ న్యూస్ : మండల పరిధిలో తొగర్ పల్లి గ్రామ శివారులో 418 సర్వే నంబర్ గల భూమిని కోల్పోయిన రైతులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సింగా డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి కొండాపూర్ మండల తహశిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు . ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి శివ మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తాం అని చెప్పి తొగర్ పల్లి రైతుల దగ్గర భూమి తీసుకున్నారు.దానికి పరిహారంగా భూమి కోల్పోయిన రైతులకు పరిహారంతో పాటు ఇళ్ల స్థలాలు కూడా ఇస్తాం అన్నారు. దాదాపు కొన్ని సంవత్సరాల నుండి రైతులు ఇళ్ల స్థలాల గురించి వేచి చూస్తున్నారు.ఇప్పటి వరకు ప్రభుత్వం రైతులకు ఇళ్ల స్థలాల పొజిషన్ చూయించలేదు. కాని కొన్ని రోజుల క్రితం వచ్చిన కార్పొరేట్ సంస్థకు మాత్రం ప్రభుత్వం వెంటనే భూమిని మంజూరు చేసింది.కార్పొరేట్ సంస్థల మీద ఉన్న శ్రద్ధ ప్రభుత్వానికి పేద రైతుల పైన లేకుండా పోయింది.



కచ్చితంగా వెంటనే ప్రభుత్వం స్పందించి త్వరలోనే పేద రైతులందరికి ఇళ్ల స్థలాలు ఇచ్చి న్యాయం చేయాలి అని అన్నారు. లేకుంటే రైతులందరితో కలిసి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తాం అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో మండల సీనియర్ నాయకులు ఆంజనేయులు ,ప్రశాంత్ ,కిషన్, కృష్ణ,భాను, మల్లేశం, మహేష్ గౌడ్, భూమి కోల్పోయిన రైతులు పాల్గొన్నారు.

# మొక్కల సంరక్షణ అందరి బాధ్యత





పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : మొక్కల సంరక్షణ అందరి బాధ్యత అని ఎంఈఓ వెంకటేశం అన్నారు. శుక్రవారం పీఎంశ్రీ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు. మొక్కలు నాటడంతో పాటు సంరక్షణ కూడా చేపట్టాలన్నారు. చెట్ల వల్ల కలిగే లాభాలపై విద్యార్థులకు వివరించారు. ప్రతీ ఒక్కరూ తమ తల్లి పేరుపై ఒక మొక్కను నాటాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిద్దిరాములు తదితరులున్నారు.

# అన్నను కల్లు సీసాతో పొడిచి చంపిన తమ్ముడు

## -తమ్ముడు చేసిన దారుణ ఘటన - ఆర్థిక లావాదేవులే కారణమా?





కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం అంశాన్ని పల్లి కల్లు దుకాణంలో దారుణం చోటు చేసుకుంది వసురం తాండ కి చెందిన రమావత్ మంక్య 45ను అతని సొంత తమ్ముడైన రమావత్ మోహన్ 35 సంవత్సరాలు అంశాన్ని పల్లి గ్రామంలోని కల్లు దుకాణంలో దారుణం మానవత్వం మంట కలిసిపోయింది రమావత్ మంక్య కల్లు తాగుతున్న క్రమంలో ఒక్కసారిగా అన్న పైకి వచ్చిన మోహన్ కల్లు సీసా పగలగొట్టి పొడవడంతో పక్కన ఉన్నవారు ఉలిక్కిపడ్డారు తమ్ముడు మోహన్ కి అక్కడ ఉన్నవారు ఎంత చెప్పినా వినకుండా మోహన్ కూతురి బిడ్డను చేతబడి మంత్రాలు చేసి చంపాడని కోపంతో అదే కాకుండా తనకు పొలం దుండిన 60 వేల రూపాయలు ఇవ్వలేదని మళ్లీ వేరే వాళ్ళ ట్రాక్టర్ తో అన్న అయినా మంఖ్య పొలాన్ని చదును చేస్తున్నాడని కోపంతో అన్నను దారుణంగా కల్లు సీసాతో పొడిచి పక్కనే ఉన్న రాయితో దాడి చేసిన వైనం ఒక్కసారిగా కల్లు దుకాణంలో ఉన్నవారు బిత్తర పోయారు అక్కడే ఉన్న కల్లు దుకాణం యాజమాన్యం కొల్చారం పోలీస్ స్టేషన్ కి ఫోన్ ద్వారా వివరాలు తెలిపారు 108 కి ఫోన్ చేసి గాయాల పాలైన వ్యక్తిని ఆసుపత్రికి తరలించారు.

# క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఘనంగా సన్మానం



రామచంద్రపురం మేజర్ న్యూస్ రామచంద్రపురం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో నగదు పురస్కారం మరియు సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా క్లాస్మేట్ క్లబ్ అధ్యక్షులు జయప్రకాష్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో క్లాస్మేట్ క్లబ్ ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని అన్నారు ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదివి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పురస్కారం అందిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాథోడ్,AE మణికంఠ,రణదీర్ రెడ్డి,శ్రీధర్,శ్వేతా,కృష్ణ,టీ కృష్ణ,చంద్రశేఖర్, వివిధ మండలాల ఎంఈఓ లు,ప్రధాన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, క్లాస్మేట్ క్లబ్ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# సిఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్స్ రికవరీ చేసి బాదితులకు అందించన కౌడిపల్లి ఎస్ఐ రంజిత్ రెడ్డి

**- సిఈఐఆర్ పోర్టల్ ను సద్వినియోగం చేసుకోవాలి - సెకండ్ హ్యాండ్ మొబైల్స్ అమ్మితే కొనవద్దు : ఎస్ఐ రంజిత్ రెడ్డి సూచన**



కౌడిపల్లి మేజర్ న్యూస్: పోగొట్టుకున్న మొబైల్స్ లను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి స్థానిక ఎస్ఐ రంజిత్ రెడ్డి బాధితులకు శుక్రవరం నాడు పోలీస్ స్టేషన్ లో అందజేయడం జరిగింది. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం వనం హరీష్ రెడ్డి, కొనింటి ఎల్లం, ఎరుకల శాదుల్ల, ఉప్పరి ప్రవీణ్, అనుగు రాఘవేందర్ రెడ్డి, వడ్ల రమ్య కౌడిపల్లి మండలంలోని పలు చోట్ల తమ మొబైల్స్ లను పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా ఫోన్ నెంబర్ లను మరియు ఐఎంఈఐ నంబర్ ఆధారంగా సిఈఐఆర్ పోర్టల్ నందు అప్లోడ్ చేయగా వచ్చిన సమాచారం ప్రకారం దొరికిన వ్యక్తి వద్ద నుండి రికవరీ చేసి సంబంధిత బాదితులకు స్థానిక పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే, లేదా గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకెళ్ళిన వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సిఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్) పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చని, ఒక వేల పోగొట్టుకున్న వ్యక్తులకు కంప్యుటర్ పర్జ్ఞానం లేనియెడల ప్రతి పోలీసుస్టేషన్ లోఒక పోలీసు అధికారిని ఈ సిఈఐఆర్ పోర్టల్ కి భాద్యతాదికారి గా నియమించడం జరిగినదినీ, పోలీసు స్టేషన్ కు వెల్లి సంప్రదించిన వెంటనే అతను సిఈఐఆర్ పోర్టల్ లో నిక్షిప్తం చేస్తాడు. తద్వారా కోల్పోయిన ఫోన్ను తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మరియు ఎవరన్నా సెకండ్ హ్యాండ్ ఫోన్స్ అమ్మితే కొనవద్దని సూచించారు. ఈ ఫోన్లను కనుగొనుటకు కష్టపడిన కానిస్టేబుల్ రాకేష్ నీ ఈ సందర్భంగా ఎస్ఐ అబినందించినారు.

# బీసీ బిడ్డలకే రాజ్యాధికారం : మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్

**- మాటిస్తే తప్పని. మడమ తిప్పని కాంగ్రెస్ పార్టీ - దేశానికి తెలంగాణ ఆదర్శం**



టేక్మాల్ మేజర్ న్యూస్ : బీసీల రాజకీయ అభ్యున్నతికి కామారెడ్డిలో ఏఐసిసి అధినేత రాహుల్ గాంధీ ప్రకటించిన బీసీ డీక్లరేషన్ ప్రకారం మాటిస్తే తపం మడమతిప్పం అన్న విధంగా కాంగ్రెస్ పార్టీ 42% రిజర్వేషన్ స్థానిక ఎన్నికలకు చేసి చూపించడం జరిగిందని ఇది గొప్ప సాహసోపేత చారిత్రాత్మక నిర్ణయం అని టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ అన్నారు. శుక్రవారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పత్రిక విలేకరులతో మాట్లాడుతూ. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ అమలు చేస్తున్న తీరుపై కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాల అనంతరం ఈ సందర్భంగా సమావేశంలో ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే మడమ తిప్పదని అన్నారు. రాజకీయ చరిత్రలోనే సంచలనం రేకెత్తించే గొప్ప సాహసోపేతమైన 42 శాతం బీసీలకు రిజర్వేషన్ నిర్ణయాన్ని అమలు చేయబోతున్నామని అన్నారు. కామారెడ్డిలో బిసి డిక్లరేషన్ సందర్భంగా మాట ఇచ్చి నేడు నెరవేర్చబోతున్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు ఎంత క్లిష్టమైన సరే వాటిని అమలు చేసే బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన భుజస్కాంతాలపై వేసుకున్నారని ఆయన అన్నారు. సామాజిక అసమానతలను నిర్మూలించేందుకు 42 శాతం బీసీల రిజర్వేషన్ ఒక శిలా శాసనమని అన్నారు. గతంలో రెండు శాతం ఉన్న వర్గాలు దేశాన్ని పాలించాయని 7 శాతం ఉన్న వారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను, 0.5 శాతం ఉన్న వర్గాలు తెలంగాణను సుదీర్ కాలం పాలించాయని ఇది రాజకీయ అసమానతలకు అన్యాయాలకు నిదర్శనం అని అన్నారు. కుల గణనపై భారజోడు యాత్ర సందర్భంగా అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం దేశానికే నేడు కులగనన ఆదర్శమైందని అన్నారు. బీసీలపై చిత్తశుద్ధితో కాంగ్రెస్ అధిష్టానం ఢిల్లీలో జంతర్మంతర్ వద్ద బీసీ కులగన్నన తదితర రిజర్వేషన్ అంశాలను పురస్కరించుకొని ఆందోళన కార్యక్రమాలు కూడా చేపట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి బీసీలపై పూర్తి చిత్తశుద్ధి ఉందని అన్నారు బీసీ బిడ్డల కోసం రాజ్యాధికారాన్ని తెచ్చేందుకు గతంలో బీసీ నేత ఆర్ కృష్ణయ్య తదితర బీసీ నాయకులతో కలిసి అనేక చర్చలు జరిగాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. త్వరలో మహిళా రిజర్వేషన్లు కూడా ప్రకటించబోతున్నామని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి దామోదర రాజనర్సింహ, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క టీపీసీసీ చీఫ్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తదితరులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని జన్మదిన వేడుకలు



రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు జన్మదిన వేడుకలను శుక్రవారం నాడు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలలో తాజా మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ డైరెక్టర్ జీ విట్టల్ వీరభద్రేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి వైస్ చైర్మన్ భీమన్న మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మహంకాళి ల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షునికి శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించి పలువురు నాయకులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈయొక్క కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ ఒగ్గు శ్రీనివాస్,నాయకులు చరణ్, తిరుమల శ్రీకాంత్, రాజకుమార్,గువ్వ సురేష్,తదితరులు పాల్గొని దీవించారు.

## కడవేరుగులో ఘనంగా ఎమ్మెల్యే పల్లా జన్మదిన వేడుకలు



చేర్యాల/మేజర్ న్యూస్ : చేర్యాల మండలంలోని కడవేరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో జనగామ నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పొన్న సిద్దులు, మాజీ ఎంపిటిసి గజరాజు యాదగిరి, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ పట్టణంలో మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ (గర్ల్స్) స్కూల్‌ను తనిఖీ

**- తూప్రాన్ ఆర్.డి.ఓ జయ చంద్రా రెడ్డి**

**- వెల్దుర్తి మండలంలో 10 ఎకరాల భూమి కేటాయింపు**

**- మిషన్ భగీరథ నీటి సమస్యకు పరిష్కారం**



తూప్రాన్ : మేజర్ న్యూస్ తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో పోతురాజు పల్లి లో మహాత్మ జ్యోతి పూలే రెసిడెన్షియల్ గర్ల్స్ పాఠశాలలోని విద్యా, వసతి, ఆరోగ్య, పారిశుద్ధ్య సదుపాయాలను సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులతో ముఖాముఖిగా సమీక్ష నిర్వహించి విద్యార్థుల సమస్యలు, అవసరాలు తెలుసుకున్నారు. తగిన ఆహార పథకాలు అందిస్తున్నారా లేదా అని ఆర్.డి.ఓ ప్రత్యేక శ్రద్ధ చూపారు. త్రాగు నీటి సమస్య ఉందని గుర్తించి , ఈ సమస్య పరిష్కారం కొరకు మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడి త్రాగు నీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాక, విద్యార్థుల భవిష్యత్‌పై అవగాహన కల్పించడానికి, వారి వ్యక్తిత్వ వికాసం, ఆరోగ్యకర జీవనశైలి గురించి చర్చిస్తూ వారికి ప్రోత్సాహం కలిగించేలా ప్రసంగించారు. .

ప్రస్తుతం తూప్రాన్ లో ప్రైవేట్ భవనంలో విద్యాబోధన జరుగుతున్నందున ఈ పాఠశాల కొరకు వెల్దుర్తి మండలంలో పది ఎకరాల భూమిని బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ ఆదేశాలతో కేటాయించడం జరిగిందని ఆర్ డి ఓ జయ చంద్రా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వందన, విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ మూకలతో ప్లాట్ కబ్జాకు యత్నం

- వాచ్ మెన్ పై దాడి చేసి ఖాళీ చేసి చేయించే ప్రయత్నం.
- పోలీసులకు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం.
- అన్ని పత్రాలు ఉన్నా ఆదుకునే వారే లేరా...?



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : గత 20 సంవత్సరాల క్రితం గోపాల్ నగర్ లో తాము కొనుగోలు చేసిన ప్లాట్ ను కొందరు పట్టపగలే దౌర్జన్యంగా రాజు యాదవ్ అతని అనుచరులు రౌడీయిజం చేస్తూ తమ ప్లాట్ ను కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని పాలడుగు నాగేశ్వర రావు ఆవేదన వ్యక్తం చేశారు. తనకు జరిగిన అన్యాయాన్ని తెలియజేస్తూ నాగేశ్వరరావు ఓ పత్రిక ప్రకటనను శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇదేవిధంగా దౌర్జన్యం చేస్తే పోలీసులకు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకున్నారని తెలిపారు. నా ప్లాట్ లో ఉన్న రెండు గదుల్లో ఒక గదిలో వాచ్ మెన్ నివాసం ఉంటుండగా అతన్ని అతని కుటుంబాన్ని చంపేస్తామంటూ బెదిరించి దౌర్జన్యంగా వారి సామాన్లను రోడ్డుపైకి విసిరేశారన్నారు. ఎంతో కాలంగా మియాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలోని గోపాల్ నగర్ లో మా ప్లాట్ నంబర్ 802 కు పూర్తి హక్కుదారులుగా రిజిస్టర్డ్ దస్తావేజుల ద్వారా కొనుగోలు చేసి గదులు నిర్మించి చుట్టూ ఫెన్సింగ్ (ప్రహరీ) ఏర్పాటు చూసుకోవడం జరిగిందన్నారు. మా ప్లాట్ కు కరెంట్ కనెక్షన్, మున్సిపల్ టాక్స్, వాటర్ కనెక్షన్ ఎల్ఆర్ యస్ తో పాటు అన్ని పత్రాలు ఉండి నేను పొజిషన్ లో ఉన్నానానన్నారు. గత ఫిబ్రవరి నెలలో కూడా ఇదే విధంగా రాజు యాదవ్ దౌర్జన్యంగా బెదిరింపులకు దిగి కబ్జాకు యత్నించగా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అప్పటి పోలీసులు స్పందించి చర్యలు తీసుకున్నారన్నారు. శుక్రవారం మళ్లీ కొందరుకబ్జాదారులు రౌడీలను తీసుకొని వచ్చి మా ప్లాట్ లో నివాసం ఉన్న వాచ్ మెన్ కుటుంబాన్ని బెదిరించి సామాన్లను రోడ్డుపై పారేసి స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారు. స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో తాను సైబరాబాద్ కమిషనర్ మహంతి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. గతంలో రెండు సార్లు కబ్జాకు యత్నించిన రాజు యాదవ్ మళ్లీ తన అనుచరులు రౌడీలతో వచ్చి ఖబ్జా చేస్తున్నా పోలీసులు కనీసం చర్యలు తీసుకోవడం విచారకరమన్నారు. రాజు యాదవ్ రాజకీయ అండదండలతో కబ్జాలకు పాల్పడుతున్న పోలీసులు చూసి చూడనట్లు వ్యవహరించడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నానన్నారు.

# ఏఎస్ రావు నగర్‌లో గెలాక్సీ డెంటల్ కేర్ ప్రారంభం



కాప్రా, మేజర్ న్యూస్: కాప్రా సర్కిల్ పరిధిలోని ఏ ఎస్ రావు నగర్ లో డాక్టర్ సుధాకర్ రెడ్డి ఏర్పాటు చేసిన గెలాక్సీ డెంటల్ కేర్ క్లినిక్ ను శుక్రవారం ఏఎస్ రావునగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, బిజేపీ నాయకుడు, మాజీ జెడ్పీటీసీ సింగం సత్తయ్య లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనుభవజ్ఞులైన వైద్యులతో ఇంప్లాంట్లు, అలైనర్లు మరియు కాస్మెటిక్ డెంటిస్ట్రీ నిపుణులతో సేవలందిస్తున్న గెలాక్సీ డెంటల్ కేర్ క్లినిక్ ఏ ఎస్ రావు నగర్ వాసులకు అందుబాటులో ఉందన్నారు. హైదరాబాద్‌లో అత్యంత విశ్వసనీయమైన దంత సంరక్షణ గొలుసుగా ఉన్నందుకు మేము గెలాక్సీ డెంటల్ కేర్‌లో గర్విస్తున్నామని తెలిపారు. నగరం అంతటా 6 శాఖలతో, మేము ప్రపంచ స్థాయి దంత సేవలను మీ పరిసరాలకు దగ్గరగా తీసుకువస్తామన్నారు. తాజా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ మరియు కఠినమైన అంతర్జాతీయ స్టెరిలైజేషన్ ప్రమాణాలను అనుసరిస్తామన్నారు. పిల్లల నుండి వృద్ధుల వరకు, మేము ప్రతి చిరునవ్వుకు వ్యక్తిగతీకరించిన సంరక్షణను అందిస్తామన్నారు.. వేలాది మంది సంతోషంగా ఉన్న రోగులు మా నాణ్యత మరియు నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తారు. ఆరోగ్యకరమైన, అందమైన మరియు నమ్మకంగా ఉండే చిరునవ్వులను సృష్టించడంలో మేము నమ్ముతాము. గెలాక్సీలో, మీ సౌకర్యం మరియు భద్రత ఎల్లప్పుడూ మా ప్రధాన ప్రాధాన్యతలు. మమ్మల్ని సందర్శించండి మరియు గెలాక్సీ డెంటల్ కేర్ నిజంగా చిరునవ్వులను సృష్టించడం అని ఎందుకు అర్థం చేసుకుంటుందో అన్నారు

## ముజీబ్‌హుస్సేనీకి జన్మదినోత్సవ శుభకాంక్షలు తెలిపిన స్కూల్ ఎడ్యుకేషన్ –టీఎన్‌జీవో జిల్లా కార్యవర్గ ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టిఎన్‌జివోస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ముజీబ్‌హుస్సేనీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో హైదరాబాద్ జిల్లా యూనియన్,టిఎన్‌జివో స్కూల్ ఏడ్యుకేషన్ తరపున అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్,ఉపాధ్యక్షులు ఎం.భాస్కర్,బి. రవి,ఏ.రేగేష్,జయంతిరెడ్డి,ఎం.వై.రవి,జిల్లా యూనియన్ కార్యదర్శి కురాడి శ్రీనివాస్,వైదిక్,బి.శంకర్,ఖాలీద్ ,శ్రీధర్,టి.రాజు, రాజ్‌కుమార్,హరీష్,ఉస్మాన్, రామకృష్ణరెడ్డి తదితరులుకల్సి ముజీబ్‌హుస్సేనీని ఘనంగా సత్కరించి, కేక్ తినిపించి,జన్మదినోత్సవ శుభకాంక్షలు తెలియజేశారు.

## లాల్‌దర్వాజా బోనాల ఉత్సవాలకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు–నగర పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః లాల్ దర్వాజాలోని చారిత్రాత్మకమైన సింహవాహనీ శ్రీమహంకాళి అమ్మవారి బోనాల పండుగను పురస్కరించుకుని శుక్రవారం ఉదయం నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ఆలయంలో అమ్మవారి శిఖర పూజ,ధ్వజారోహణ కార్యక్రమాల్లో పాల్గొని,అనంతరం అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ సింహవాహిని శ్రీమహంకాళి అమ్మవారి దేవాలయంకు ఎంతో ఘనమైన చరిత్ర ఉందని,1908లో ఈ ఆలయ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురియడంతో,వరదలు,ప్లేగు వ్యాధి వ్యాపించి,సుమారు 50వేల మంది ప్రజలు మరణించారని ఆయన గుర్తు చేశారు. అప్పట్లో హైదరాబాద్ జనాభా కేవలం 4లక్షలే ఉండదని,నాడు నిజాం మీర్ మహబూబ్ అలీఖానప్రధాన మంత్రి కిషన్ ప్రసాద్ సలహా మేరకు అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించడంతో మూసినదిలో వరదలు,వ్యాధులు తగ్గుముఖం పట్టాయని,అప్పటినుంచి ఆషాడ మాసంలో బోనాలు జరుపుకోవడం అనావాయితీ వస్తుందని ఆయన చెప్పారు. ఈ ఉత్సవాలను ప్రభుత్వం తరపున పోలీస్ శాఖ ఏలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటుచేసుకోకుండా భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తుందన్నారు. గోల్కొండ బోనాలు,బల్కంపేట బోనాలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని,ముందస్తు చర్యలో భాగంగా అన్ని శాఖల అధికారులతో సమన్వయంతో తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. బోనాల పండుగ సందర్భంగా జేబు దొంగతనాలు,చైన్ స్నాచింగ్,ఈవ్ టీజింగ్‌వంటి వి జరుగకుండా షీ టీమ్ బృందాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బల్దియా కమీషనర్ ఆర్.వి. కర్ణన్,డి.సి.పి. కె. అపూర్వరావు, స్నేహ మెహ్రా,ట్రాఫిక్ డి.సి.పి. ఆర్. వేంకటేశ్వర్లు,ఇతర అధికారులు,ఆలయ కమిటీ చైర్మన్ బి. మారుతి యాదవ్‌తోపాటు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## దశలవారీగా ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రతి కాలనీలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడమే లక్ష్యగా నిరంతరం కృషి చేస్తున్నామని అలాగే స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యను దశలవారీగా శాశ్వత పరిష్కారం చూపుతామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణని నియోజకవర్గానికి చెందిన కాలనీ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, పలువురు కలిశారు. ఈ సందర్భంగా వారి ప్రాంతంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. శంభీపూర్ క్రిష్ణ సానుకూలంగా స్పందించి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానందల దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : పేద ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ, ఎల్లవేళలా వారికి అందుబాటులో ఉండి సేవ చేయాలని కూన శ్రీశైలం గౌడ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి ఎస్ఎన్ఆర్ గార్డెన్ లో జరిగిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, పార్లమెంట్ ఇంచార్జ్ బస్వరాజ్ సారయ్య, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్ణయాలు, బలోపేత అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పార్టీ ప్రతిష్టకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నియోజవర్గల ఇంచార్జ్ లు, అబ్సర్వర్స్ పారిజాత నర్సింహా రెడ్డి, దుర్గం భాస్కర్,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముజీబ్‌హుస్సేనీ జన్మదినోత్సవం సందర్భంగా ఈ.ఎన్.టి. ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన టిఎన్‌జివో యూనిట్ నేతలు



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః టిఎన్‌జివోస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ముజీబ్‌హుస్సేనీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కోఠిలోని ఈ.ఎన్.టి. ఆసుపత్రిలో యూనిట్ అధ్యక్షులు తూంకుంట రాజు ఆధ్వర్యంలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కురాడి శ్రీనివాస్ విచ్చేసి,రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్.ఎం.ఓ. డా. అనిల్‌కుమార్,టిఎన్‌జివో జిల్లా నేతలు కె.ఆర్.రాజ్‌కుమార్,వైదిక్,శ్రీధర్, యూనిట్ భాస్కర్,రవి, రాజ్‌కుమార్ తదితరులు ,సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగులో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం వస్తుంది: జడ్పీ సీఈఓ ఎల్లయ్య

మెదక్ జిల్లా కొల్చారం మండలం శుక్రవారం పోతంశెట్టిపల్లి గ్రామం రైతు జగదీష్ రాజలింగం,పొలంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి జడ్పీ సీ.ఈ.ఓ సి హెచ్ ఎల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వరి సాగు చేసే రైతులు ఆయిల్ పామ్ వేసుకోవడానికి ముందుకు రావాలని, ఇందుకుగాను ప్రభుత్వం మొక్కలకు మరియు డ్రిప్పుకు 90% రాయితీలు ఇస్తుందని వరి కంటే ఆయిల్ పామ్ సాగు ద్వారా మంచి ఆదాయం పొందవచ్చని, ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా ఉద్యాన



మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ ఈ ఫామ్ సాగుకు మెదక్ మెదక్ జిల్లాలోని నేలలు అనుకూలంగా ఉన్నాయని ఇప్పటివరకు 1200 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగులో ఉందని ఆసక్తి గల రైతులు ఆయిల్ పామ్ వేసుకోవడానికి ముందుకు రావాలని తెలియజేశారు.



మెదక్ జిల్లాలో 2023-24 సంవత్సరంలో 78 మంది రైతులు 336 ఎకరాలలో, 2024-25 సంవత్సరం లో 152 రైతులచే 533 ఎకరాల ఆయిల్ పామ్ సాగు చేపట్టడం జరిగినది. ఈ సంవత్సరం అనగా 2025-26 సంవత్సరానికి మెదక్ జిల్లాకు 2500 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటల సాగు చేయుటకు ప్రణాళికా చేసుకోవడం జరిగినది. ఇప్పటివరకు 1545 ఎకరాలకి రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగినది. అందులోనుండి 771 ఎకరాలు ఆయిల్ పామ్ తోటలు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాయి.

కావున మెదక్ జిల్లాలోని రైతులు ఆయిల్ పామ్ సాగు పై అవగాహన పెంచుకొని అధిక విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేపట్టి ఇతర పంటల కంటే అధిక దిగుబడి మరియు లాభం పొందవలసిందిగా కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో కౌడిపల్లి వ్యవసాయ ఉప సంచాలకులు వెంకట రాజశేఖర్, కుల్చారం వ్యవసాయ అధికారి శ్వేత కుమారి, ఉద్యాన అధికారి సంతోష్ , వ్యవసాయ విస్తరణ అధికారులు, లివ్ పామ్ రిసోర్సెస్ కంపెనీ మేనేజర్ కృష్ణ రావు ఫినోలెక్స్ కంపెనీ ఏరియా మేనేజర్ మరియు ప్రతినిధులు, మైక్రో ఇరిగేషన్ ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత హస్తకళా మేళాను సద్వినియోగం చేసుకోండి

## : మాజీ జెడ్పి చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణశర్మ

సిద్దిపేట:మేజర్ న్యూస్:చేనేత కారులను ప్రోత్సహించాల్సిన అవసరం మనకుందన్నారు సిద్దిపేట జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మ.శుక్రవారం సిద్దిపేట పట్టణంలోని స్థానిక శక్తి గార్డెన్ లో ఏర్పాటు చేసిన కళాభారతి చేనేత హస్తకళా మేళాను రోజా శర్మ ప్రారంభించారు.మేళాలో ఏర్పాటు చేసిన వస్త్రాలను,కళాకృతులను చాలా ఆసక్తిగా పరిశీలించారు.పదిహేను రోజుల పాటు కొనసాగనున్న ఈ మేళాలో పోచంపల్లి బెడ్ షీట్స్,డ్రెస్ మెటీరియల్స్,చీరలు,కలంకారి, మంగళగిరి చేనేత వస్త్రాలతో పాటు కొండపల్లి బొమ్మలు, గృహోపకరణాలు,పుస్తకాలు, కళాత్మక ఆభరణాలు,చిన్నారుల వస్త్రాలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు మేళాను సందర్శించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం మేళా నిర్వాహకులు జెల్ల సత్యనారాయణ రోజా శర్మ దంపతులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గంజి సంతోష్ కుమార్,గోకుల్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీలకు 42% రిజర్వేషన్లు - కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు

సంగారెడ్డి మేజర్ న్యూస్ : బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం



రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శుక్రవారం సంగారెడ్డి పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద సంబరాల్లో మునిగిపోయారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం టపాకాయలు కాల్చి ఉత్సాహంగా జైకొట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీల రాజకీయ భవిష్యత్‌ను ముందుకు నడిపే దిశగా ఇదొక చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు.

కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తోపాజి అనంత కిషన్, ఆంజనేయులు, కూన సంతోష్, మునిపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. వారు అందరూ బీసీ హక్కుల కోసం కాంగ్రెస్ చేస్తున్న పోరాటాన్ని ప్రశంసిస్తూ, రాబోయే రోజుల్లో మరింత బలంగా బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం లభించేలా కృషి చేస్తామని తెలిపారు.

# బాల పురస్కార్ అవార్డుకు దరఖాస్తులకు ఆహ్వానం.

## జిల్లా సంక్షేమ అధికారిని లలిత కుమారి

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 2025 - 2026 సంవత్సరానికి ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారిని లలిత కుమారి ఒక ప్రకటనలో తెలిపారు.సృజనాత్మకత, మంచి అభ్యాస వాతావరణం ,సాంస్కృతిక కళలు, సాహసం, క్రీడలు,సామాజిక సేవ, సైన్స్ ,సాంకేతిక ఇతర రంగాల్లో ప్రతిభ చూపిన 5 నుండి 18 ఏళ్లలోపు బాల బాలికలు 31 జూలై 2025 లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారిని కే .లలిత కుమారి తెలిపారు.అర్హులైన అభ్యర్థులు (పిల్లలు) ఆన్లైన్లో https://awards.gov.in website లో అప్లై చేసుకొని అట్టి దరఖాస్తును జిల్లా కలెక్టరేట్లోని మహిళా శిశు సంక్షేమ శాఖ- సంగారెడ్డి లో ఇవ్వాలని తెలిపారు.

# బూత్ స్థాయి అధికారులు శిక్షణ తరగతులు ఉపయోగించుకొని అవగాహన పొందాలి

- క్షేత్రస్థాయిలో ఓటర్ నమోదు పారదర్శకంగా చేపట్టాలి.. - నాణ్యమైన గుణాత్మక విద్య ప్రభుత్వ పాఠశాలలతోనే సాధ్యం



తూప్రాన్ : మేజర్ న్యూస్ : పర్యటించిన అదనపు కలెక్టర్ నగేష్ బి .ఎల్ .ఓ ట్రైనింగ్, ఉప్పలింగాపూర్ గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల , శ్రీ శివ సాయి రైస్ మిల్ ను తనిఖీ క్షేత్రస్థాయిలో ఓటర్ నమోదు ప్రక్రియను బూత్ లెవెల్ ఆఫీసర్ (బీఎల్ఓ) లు పారదర్శకంగా చేపట్టాలని,, అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు. శుక్రవారం వెల్దుర్తి మండలం విస్తృతంగా



పర్యటించి బి ఎల్ ఓ ట్రైనింగ్, పాల్గొన్నారు ఉప్పలింగాపూర్ గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల , విద్యా ప్రమాణాలు పరిశీలించిన అనంతరం శ్రీ శివ సాయి రైస్ మిల్ ను పరిశీలించారు. ముందుగా బి ఎల్ ఓ అవగాహన సదస్సుకు హాజరైన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో నూతన ఓటు



నమోదు ప్రక్రియ, మృతి చెందిన ఓటర్ల వివరాలు, వలస ఓటర్లు, ఓటు నమోదులో తప్పిదాలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఓటర్ నమోదు ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా సక్రమంగా చేపట్టాలని సూచించారు. ఉప్పలింగాపూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాలను ప్రశ్నలు జవాబులతో పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మండల కేంద్రంలో శివ సాయి రైస్ మిల్ ను తనిఖీ చేశారు. సీఎంఆర్ డెలివరీ విషయంలో వేగం పెంచాలని నిర్దేశిత గడువు తేదీలోగా పూర్తి చేయాలని మిల్ యాజమాన్యాన్ని ఆదేశించారు

ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి ఎమ్మార్వోలు జ్ఞాన జ్యోతి, రెవెన్యూ సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు